## నవాబు పేటలో యదేచ్ఛగా ఇసుక రవాణా

### అడ్డుకున్న గ్రామస్తులు




# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 26 | మే | 2024 | పేజీలు : 8




### చేతులెత్తేసిన ప్రత్యేకాధికారులు

### ఖాతాలు ఖాళీ

### నేటికీ బిల్లులు చెల్లించలేదు

# పంచాయతీలకు నిధుల లేమి!



వెంకటాపురం నూగూరు మే 25 మేజర్ న్యూస్ సూర్య: నిధుల లేమితో గ్రామపంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయి. అభివృద్ధి పనులు, మరమ్మతులకు ఆటంకంగా మారుతోంది. సర్పంచుల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరి 2తో ముగిసిపోగా నాలుగు నెలలుగా ప్రత్యేక అధికారుల పాలన నడుస్తోంది. వీరి పాలనకు ముందే పంచాయతీ ఖాతాలు ఖాళీ అయ్యాయి. సర్కారు నుంచి కొన్ని నెలలుగా నిధులు జమ కాకపోవటంతో పాలన మొక్కుబడిగా సాగుతోంది. కొందరు గ్రామ కార్యదర్శులు అక్కడక్కడా జేబు నుంచి పెట్టి చిన్నచిన్న పనులను లాక్కొస్తున్నారు. రానున్న వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడకపోతే ప్రజలు జబ్బుల బారిన పడే అవకాశముంది.

**చేతులెత్తేసిన ప్రత్యేకాధికారులు**

పారిశుద్ధ్య కార్మికుల జీతాలు, పైపుల లీకేజీకి మరమ్మతు, బోర్ల మరమ్మతు పనులు పంచాయతీ ట్రాక్టర్ నెలవారి బ్యాంకు వాయిదా, గ్రామంలో విద్యుద్దీపాలు, నెలనెలా విద్యుత్తు బకాయిలు. ఇవ్వన్నీ కచ్చితంగా చెల్లించాల్సిం ఈ బరువు బాధ్యతల గురించి ప్రత్యేక అధికారులు గురించి ప్రత్యేక అధికారులు చేతులెత్తేసే తరహాలో ఉండటంతో గ్రామ కార్యదర్శులే భుజాన వేసుకొని వారికి వచ్చే జీతంలో కొద్దో, గొప్పో కార్మికులకు సగం సగం జీతం సర్దుబాటు చేస్తున్నట్లు మండలంలోని మిగతా 2లో..

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



6 లో



8 లో

## ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### లక్ష్మారెడ్డి పల్లి సమీపంలో

## రోడ్డు ప్రమాదం

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

ఒకరి మృతి మరొకరి పరిస్థితి విషమం

8 లో





## లక్ష్మారెడ్డి పల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం



గణపురం మే 25 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి జాతీయ రహదారిపై శనివా రం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. అతివేగంగా వచ్చిన ఇండికా కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొ ట్టడంతో ఇంచర్ల రాజు (24) అనే యువ కుడు మృతి చెంద గా మామిండ్ల నరేష్ అనే యువకుని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం ఎస్సై మచ్చ సొంబమూర్తి తెలిపిన వివరాల ప్రకారం రేగొండ మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన ఇంచర్ల రాజు. అతని స్నేహితుడు మామిండ్ల నరేష్ లు కలిసి భూపాలపల్లి నుండి జగ్గయ్యపేటకు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా భూపాలపల్లి నుండి పరకాల వైపు వెళ్తున్న ఇండికా కారు అతి వేగంగా వచ్చి ద్విచక్ర వాహనానికి ఢీకొట్టడంతో రాజు. నరేష్. కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో 108 వాహనంలో వరంగల్ లోని ఒక ప్రైవేట్ హాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాజు మృతి చెందాడు. నరేష్ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలించినట్లు తెలిసింది. మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### విత్తనాలు కొనేటప్పుడు రశీదు తీసుకోవాలి: ఏఓ రామకృష్ణ



కాటారం, మే 25, మేజర్ సూర్య న్యూస్: రైతులు విత్తనాలు కొనే ముందు జాగ్రత్తగా పరిశీలించి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని కాటారం ఏ ఓ రామకృష్ణ సూచించారు. శనివారం రైతులకు విత్తనాలు కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన విషయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. విత్తన ప్యాకెట్, బిల్లులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నవాబు పేటలో యదేచ్ఛగా ఇసుక రవాణా

### అడ్డుకున్న గ్రామస్తులు



చిట్యాల మే 25 మేజర్ న్యూస్: మండలంలోని నవాబుపేట గ్రా మంలో చలివాగు నుండి పగ లు రాత్రి తేడా లేకుండా ఓ కాం గ్రెస్ నాయకుడు యదేచ్ఛ గా ఇసుక రవాణా చేస్తుండగా శని వారం గ్రామస్తులు అడ్డుకు న్నారు. ఇసుక రవాణా చేస్తు న్నారని పోలీసులకు సమాచా రం అందించగా ఒక కానిస్టేబుల్ వచ్చి చూసి వెళ్లిపోయాడని గ్రా మస్తులు నరేష్, రఫీ, శ్రీను, మ ల్లేష్ బాలకృష్ణ ఓదెలు తెలిపా రు. చలివాగు నుంచి ప్రతిరోజు రాత్రి పగలు తేడా లేకుండా ట్రాక్టర్ కు అమ ర్చిన యంత్రం ద్వారా ఇసుక ను రవాణా చేస్తు న్నారు.గ్రామానికి చెంది న కాం గ్రెస్ నాయకుడు శరత్ కుమార్ చెం దిన ట్రాక్టర్లు వాగుంది ఇసు క ను తరలిస్తుండగా శనివారం గ్రా మస్తులు అడ్డుకొని డయల్ 100 ద్వారా సమాచారం అం దించారు. సమాచార అందు కున్న పోలీసులు ఇసుకను తర లిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కు మార్ తెలిపారు.



# పంచాయతీలకు నిధుల లేమి!

మొదటి పేజీ తరువాయి..

ఓ గ్రామ కార్యదర్శి ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికే ఒక్కో గ్రామ పంచాయతీ రూ. లక్ష నుంచి రూ.2 లక్షల వరకు అప్పు చేసి ఖర్చు చేసినట్లు సమాచారం. పంచాయతీల ప్రత్యేకాధికారులు ఖర్చుల విషయంలో చేతులెత్తేస్తుండటంతో భారమంతా కార్యదర్శులపైనే పడుతోంది. నాలుగు రోజులు ఉండి పోయే వాళ్లమని ప్రత్యేక అధికారులు దాట వేస్తున్నారని. పలువురు కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఖాతాలు ఖాళీ

గ్రామ పంచాయతీకి మూడు రకాల ఖాతాలు ఉంటాయి. ఒకటి ఆస్తి పన్ను జమ చేసుకునే ఖాతా... గ్రామాల్లో ఆస్తి పన్ను వసూలు అంతంత మాత్రంగా జరగటం, ఖర్చులు నాలుగింతలు ఉండటంతో ఇది ఎప్పుడు ఖాళీగానే ఉంటుంది. రెండో ఖాతా ఎస్ఎఫ్సీ (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) ఇందులో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు జమ చేస్తారు. ఈ రెండు ఖాతాల్లో జమయ్యే మొత్తం ట్రెజరీ ద్వారా డ్రా చేయాల్సి ఉంటుంది. కానీ గత సర్కారు హయాంలో ఎస్ఎఫ్సీ నిధులు అరకొర మంజూరుతోనే సరిపెట్టింది. మూడో ఖాతా.. 15వ ఆర్థిక సంఘం నిధులు ఇందులో జమ అవుతాయి. కేంద్ర సర్కారు నేరుగా పంచాయతీలకు గ్రామ జనాభా ప్రాతిపదికన జమ చేస్తుంది. ప్రతి నాలుగు నెలలకోసారి వీటిని అందజేస్తోంది. కేవలం ఈ నిధులు మాత్రమే పంచాయతీలకు అందుతుండటం.వీటిని ప్రత్యేక పనులకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. నిబంధనల మేరకు ఖర్చు చేయని నిధులు ఆయా ఖాతాల్లో మిగిలిపోగా మార్చిలో వాటిని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకున్నట్లు సమాచారం.

### నేటికీ బిల్లులు చెల్లించలేదు

పంచాయతీల పాలక మండలి గడువుకు ముందే అధికారుల ఒత్తిడితో పలు అభివృద్ధి పనులు చేశాం. వాటి బిల్లులు నేటికీ అందలేదు. ట్రాక్టర్ బ్యాంకు రుణ వాయిదాలు, డీజిల్ బిల్లులు చాలా పంచాయతీలు చెల్లించలేదు. మండలస్థాయిలో కొంత సమస్య ఉన్న వాట వాస్తవమే. ఏడాదిన్నరగా ఎస్ఎఫ్ నిధులు అందలేదు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ నడుస్తోంది. జూన్లో సమస్య పరిష్కారం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

# బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు లోపాయకారి ఒప్పందం చేసుకున్నాయి

**తెలంగాణపై మోడీ పక్షపాతం చూపిస్తున్నారు**

**సీఎం జూన్‌లో జాబ్ క్యాలండర్‌ను ప్రకటిస్తారు**

**ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం**

**స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్, మే 25,మేజర్ న్యూస్(సూర్య): పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు.శనివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.తీన్మార్ మల్లన్న గెలుపు ద్వారా పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగుల ఉపాధి అవకాశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడని పేర్కొన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించానున్నారన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ లు చేస్తున్న తప్పుడు ప్రచారానికి మోసపోవద్దని పట్ట భద్రులు వివేకంతో అలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో 10ఏళ్ళు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యువతకు చేసింది ఏమి లేదని ఉపాధి అవకాశాలు కల్పించలేదని ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. ఎన్నికల ముందు నరేంద్ర మోడీ ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పాడని 10 ఏళ్ళు అధికారంలో ఉండి 20లక్షల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని నరేంద్ర మోడీ ప్రభుత్వం, బీజేపీ పార్టీ యువతను మోసం చేసిందన్నారు.తెలంగాణ విభజన చట్టంలోని హామీ లలో ఏ ఒక్కటీ అమలు చేయనిప్రధాని నరేంద్ర మోడీతెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, స్టీల్ ఫ్యాక్టరీ,ఒక్క విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయలేదని విమర్శించారు. అదేవిధంగా ఒక్క ప్రాజెక్ట్, మెడికల్ కాలేజీ ఇవ్వలేదని నిధులు ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ బీజేపీ నాయకులు ఎం చేస్తున్నారు గత 5ఏళ్లుగా కిషన్ రెడ్డి మంత్రి వర్గంలో ఉండి ఏం చేశాడని అతనికి వచ్చిన అవకాశాలతో తెలంగాణకు ఒరిగింది ఏంటనీ కిషన్ రెడ్డి దీనికి సమాధానం చెప్పాలని డిమాండు చేశారు. తెలంగాణ యువత బీజేపీని నిలదీయాలని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక అర్హత బీజేపీకి లేదని గత ప్రభుత్వం చేసిన అవినీతి, అక్రమాలపైన ఎందుకు విచారణ చేయడం లేదని బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు లోపాయకారి ఒప్పందాలు చేసుకున్నారు కాబట్టి ఎంపీ ఎన్నికలలో బీజేపీకి బిఆర్ఎస్ సపోర్ట్ చేసిందన్నారు. కేసీఆర్ కూతురు కవిత కు బెయిల్ ఇప్పించాలని, గత ప్రభుత్వ అవినీతి పై విచారణ జరగద్దని ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే చెత్త బుట్టలో వేసినట్లే బిఆర్ఎస్ గెలిచేది లేదని గెలిచినా చేసేదేమిలేదని పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉంటుందో ఉండదో బిఆర్ఎస్ కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరు చెప్పుకొని రాజకీయాలు చేసింది.ఇప్పుడు ఆ కాళేశ్వరం ప్రాజెక్టే బిఆర్ఎస్ ను ముంచుతుందని ఎద్దేవాచేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పట్టభద్రులు ఒక్కసారి అలోచించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని ఆయనకోరారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు ,పట్టణాధ్యక్షుడి నీల శ్రీధర్, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,బెలిదె వెంకన్న, బూర్ల శంకర్,తెల్లాకుల రామకృష్ణ,తోట సత్యం, రాజేష్ నాయక్, కుందూరు శ్రీనివాస్ రెడ్డి,సింగపురం వెంకటయ్య, అంబటి కిషన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల దుకాణాలు తనిఖీ



ఖానాపూర్ మే 25, మేజర్ సూర్య న్యూస్ : మండల వ్యవసాయ అధికారి, ఖానాపూర్ మండలాలోని అశోక్ నగర్ ,బుధరావుపేట లోని పలు షాపులను తనిఖీ చేసినారు. మండలము మొత్తంలోని ప్రస్తుతం ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఖానాపూర్లో పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలు (జీలుగ) మినహా ఇంకా ఎక్కడ విత్తనాలు రాలేదని తెలిపినారు.అలాగే షాపుల్లో విత్తన డీలర్లు కేవలం ప్రభుత్వ అనుమతి ఉన్నటువంటి విత్తనాలు మాత్రమే రైతులకు, విధిగా బిల్లు ఇస్తూ, గరిష్ట అమ్మకపు ధరను మించకుండా మాత్రమే అమ్మాలని

## మండలం వ్యవసాయం అధికారి-శ్రీనివాస్

సూచించినారు. సీలు ఉన్నటువంటి విత్తన సంచిలను మాత్రమే రైతులకు విక్రయించాలని, లూజు సంచులను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మకూడదని తెలిపినారు.విత్తన చట్ట నిబంధనలకు లోబడి మాత్రమే రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని ,లేకపోతే విత్తన చట్టమును అనుసరించి కఠిన చర్యలు తప్పవని . మండల వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ హెచ్చరించినారు.



# బలహీనుల గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి

కురవి మే 25, మేజర్ న్యూస్ (సూర్య): బలహీనుల బలమైన గొంతుకగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీగా గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కురవి సిపిఐ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విచ్చిన్నకర రాజీకీయాలు చేస్తున్న బి ఆర్ ఎస్, బిజెపి అభ్యర్థులను ఓడించి బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు . సమావేశంలో సిపిఐ కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న, పోలెపాక వెంకన్న, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న,తురక రమేష్, బసవ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

## మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి

పరకాల రూరల్ మే 25 మేజర్ న్యూస్: పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికుడ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఉప ఎన్నికల బి.ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్రుల ఇంటి వద్దకు వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. 10 ఏళ్ల కెసిఆర్ పాలనలో చేసిన అభివృద్ధిని చూసి మేధావులు యువత





పట్టబద్రులు రాకేష్ రెడ్డికి మొదటి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు, నడికూడ పట్టభద్రుల గ్రామ ఇంచార్జిలు వేణు, కిషన్,రంజిత్,సారయ్య,రమేష్ వంశీ,ప్రశాంత్ మరియు టిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి,నడికూడ మండలం క్లస్టర్ ఇంచార్జిలు దురిశెట్టి వెంకటేష్,సురాబు శ్రీకాంత్, గుడికందుల శివ, నాయకులు రమేష్ శ్రీనివాస్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. .

# తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి



గీసుగొండ మే 25 మేజర్ న్యూస్ (సూర్య)ఈ నెల 27 న జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాగంగా 17 డివిజన్ పరిధిలోని ఆదర్శ నగర్,జాన్ పాకలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ వోడితల ప్రణవ్,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మేరకు17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ ),రావుల యాదగిరి ఆధ్వర్యంలో ఆదర్శ నగర్ బూత్ లలో గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికి వెళ్లి క్రమసంఖ్య రెండులో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ కమిటి అద్యక్షులు రావుల యాదగిరి,ఎండీ జానీ భాయ్,వడ్డే కోటీశ్వర్,చింతం శంకర్,షైక్ ధ్ధస్తగిరి,సలీం, గ్రాడ్యుయట్స్ బూత్ కమిటీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్



కేసముద్రం, మే 24 ,మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం,వరంగల్ జిల్లాల పట్టబద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్ మండల కేంద్రంలో మార్నింగ్ వాకింగ్ చేస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి పట్టబద్రులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూరెల్లి సతీష్ మాట్లాడుతూ.. ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య, జిల్లా నాయకులు గుజ్జునూరి బాబురావు, కొట్టం మహేందర్, యూత్ నాయకులు గండు అజయ్, నాగెల్లి సుదీర్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విస్తృత ప్రచారం

కురవి మే 25, మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ బి ఆర్ ఎస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపు కోరుతూబి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో కురవి మండలం ఎలుకచెట్టు తండా గ్రామ పరిధి మేగ్య తండాలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు రాకేష్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో రాంకుమార్ ,కుమార్, వెంకటేష్ ,వాసు,శంకర్,రవి లతో పాటు మాజీ సర్పంచ్ లునావత్ వీరన్న, మాజీ వార్డుమెంబర్ బాణోత్ లక్ పతి,గుగులోతు సుమన్ పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా కోరగుట్టలక్ష్మీ నరసింహా స్వామి జాతర



నెల్లికుదురు మే 25 మేజర్ న్యూస్(సూర్య): అంగరంగ వైభవంగాశ్రీ లక్ష్మీనరసింహస్వామి తోరణ, కళ్యాణ మహోత్సవం జరుగుతుందని ఆలయ చైర్మన్ మద్దినేని ఐలయ్య అన్నారు.శనివారం మండలంలోని నర సింహులగూడెంగ్రామంలోని కోరగుట్టపైమూడు రోజులలక్ష్మీ నరసింహ స్వామి వారి జాతర ఆలయ ప్రధాన అర్చకులుశర కోపంలక్ష్మీనరసింహ చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం ఆలయ చైర్మన్ మది నేని ఐలయ్యమాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఘనంగా మూడు రోజులు జరుగుతుందనిమొదటిరోజుతోరణా మహోత్సవం ,రెండవ రోజు లక్ష్మి నరసింహ స్వామి సమేత కళ్యాణ మహోత్సవం, అన్నదానం, మూడవరోజుగిరి ప్రదక్షణగా బండ్లు తిరగడం,అర్చనలు తీర్థప్రసాదాలతోజాతరను ముగిస్తారని అన్నారు.స్వామివారి కల్యాణానికి అత్యధిక సంఖ్యలోభక్తజనంపాల్గొన్నారనిఅన్నారు. ఈ కార్యక్రమంలోకమిటీ సభ్యులు బండిగుట్టయ్య,పెదగాని నరసయ్య,చెనమల నవీన్, సామకూరి నరేష్,మద్ది నాగరాజు,జింగిలి నరేష్,తీగల రాములు,పొన్నం నారాయణ,తీగల విజయ్,ప్రదీప్,పెదగాశి నరసయ్య పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, మే 25(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామానికి చెందిన తిప్పనపల్లి ముత్తయ్య (42).గత వారం రోజుల క్రితం అర్ధరాత్రి బీపీ పెరగడంతో పక్షవాతం రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన వరంగల్ లోని ఎంజీయం దావఖానకు తరలించారు. దావఖానాలో ట్రీట్మెంట్ పొందుతూ నాలుగు రోజుల క్రితం మరణించడం జరిగింది. దీంతో మృతుని దహన సంస్కారాలకు ముప్పనపల్లి సహాయనిధి ఆధ్వర్యంలో దాతల సహాయంతో 17వేల రూపాయలను శనివారం రోజున కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం సహాయనిధి సభ్యులు తిప్పనపల్లి విజయ్, కిరణ్, వెంకటేష్, మహేష్, ప్రశాంత్, రాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టీ 20 టోర్నమెంట్ కు యశ్వంత్ ఎన్నిక



కేసముద్రం, మే 25 ,మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఈనెల 25 నుండి 29 వరకు జరిగే ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ టీ 20 కి మహబూ బాబాద్ జిల్లా కేసముద్రం కు చెందిన వల్లందాసు యశ్వంత్ ఎన్నికైనట్లు డబ్ల్యూ డి సి ఏ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మహబూబా బాద్ క్రికెట్ అసోసియేషన్ ఇంచార్జి బి. అజయ్ సారధి రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు...ఈ సందర్భంగా అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ.. నెల రోజులపాటు సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపులో శిక్షణ తీసుకొని వరంగల్ లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యశ్వంత్ హైదరాబాద్ లో హెచ్సీఏ ఆధ్వర్యంలో జరుగుతున్న టోర్నమెంట్ కు ఎన్నికైనట్లు తెలిపారు.ఐదు రోజుల పాటు జరగనున్న టోర్నమెంట్ లో యశ్వంత్ మంచి ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని అజయ్ సారధి రెడ్డి ఆకాంక్షించారు. యశ్వంత్ ఎన్నిక పట్ల కోచ్ మెతుకు కుమార్, సహాయ కోచ్ తోట వినయ్ కుమార్, అసోసియేషన్ ఉపాధ్యక్షు డు రావుల నవీన్ రెడ్డి, సహాయకుడు అయిలి సంతోష్ అభినందనలు తెలిపారు.

# రాకేష్ రెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ విస్తృత ప్రచారం

ములుగు, సూర్యప్రతినిధి మే 25 (మేజర్ న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపు కోసం స్థానిక నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ములుగు జిల్లా పట్టణ కేంద్రంలో ప్రముఖ ప్రవేట్ విద్యాసంస్థల టీచర్స్, పట్టభద్రులతో, ఉన్నత విద్యావంతులతో ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపే లక్ష్యంగా టిఆర్ఎస్ జిల్లా నేత గండ్రకోట సుధీర్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం జరుగుతుంది. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బలపరిచిన పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డినీ గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలపై పోరాడుతారని ఈ సందర్భంగా ప్రచారాలు స్పష్టం చేస్తున్నారు. విద్యా వ్యవస్థ పై సంపూర్ణ అవగాహన ఉన్న విద్యావేత్త అని ప్రచారంలో భాగంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ తో బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా





సీనియర్ నాయకులు గండ్రకోట సుధీర్ పట్టభద్రులకు తమదైన శైలిలో విజ్ఞప్తి చేశాడు. ఏనుగుల రాకేష్ రెడ్డి సీరియల్ నెంబర్ 3 పై మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, పట్టబద్రులు ఎనగందుల వెంకటేష్ ఎనగందుల శ్రావణ్, మెర్గు సంతోష్, మెరుగు నగేష్, అజ్మీరా రాజనాయక్, చాంద్ పాషా, తుల విజయ్, చుక్క నరేష్, అనిల్, వినీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి



కేసముద్రం, మే 24 ,మేజర్ న్యూస్ (సూర్య):ఈనెల 27న జరగనున్న ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి,కేసముద్రం మండలంలోని 176వ బూత్ ఇంచార్జి రామడుగు వెంకటాచారి కోరారు. శనివారం రామడుగు వెంకటాచారి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు కేసముద్రం మండలంలోని కోరుకొండ పల్లి, మహమూద్ పట్నం గ్రామాల్లో పట్టభద్రులను కలిసి ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రామడుగు వెంకటాచారి మాట్లాడుతూ..దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి మేధావులు, విద్యావంతులు బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్వాయి రేవంత్ రెడ్డి, జంగేటి అనిల్, మల్యాల రాములు, నునావత్ గణేష్,భూక్య బాలాజీ పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం

పరకాల రూరల్ మే 25 మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఉప ఎన్నికల అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పెద్ద బోయిన రవీందర్ యాదవ్ అన్నారు. శనివారంపరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్,ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పెద్ద బోయిన రవీందర్ యాదవ్,మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పిటిసి పాడి కల్పన-ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బొల్లె





బిక్షపతి మండలంలోనినార్లాపూర్,వరికోల్,వెంకటేశ్వర పల్లి, గ్రామాలల్లో పట్టభద్రుల ఇంటి వద్దకు వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల సమన్వయ కమిటీ సభ్యులు పెద్ద బోయిన రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతు, స్థానికుడు,ప్రముఖ జర్నలిస్టు తీన్మార్ మల్లన్నకు రెండవ సీరియల్ నెంబరు పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్న ని అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిపించగలరని పట్టభద్రులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నడికూడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు సాంబయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బూత్ ఎన్రోలర్స్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే

# పిడి యాక్ట్‌లు నమోదు చేస్తాం




### జిల్లా ఎస్పీ డా. శబరిష్

### సిసిఎస్ సిఐ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా టీం ఏర్పాటు

ములుగు, సూర్య ప్రతినిధి మే 25 (మేజర్ న్యూస్): నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అవసరమైతే పిడి యాక్ట్ నమోదు చేస్తామని ములుగు ఎస్పి శబరిష్ హెచ్చరించారు. ములుగు జిల్లా కేంద్రంలో పెస్టిసైడ్స్, విత్తన డీలర్లతో నకిలీ విత్తనాలను అరికట్టడానికి జిల్లా వ్యవసాయ అధికారితో కలిసి జిల్లా ఎస్పీ శబరిష్ శనివారం అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లాలో గల పెస్టిసైడ్స్, విత్తన డీలర్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సందర్భంగా నకిలీ విత్తనాలను అరికట్టే ఉద్దేశంతో ఈ అవగాహన సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్క రైతు విత్తనాలు కొనే ముందు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సరిచేసుకోవాలని సూచించారు. ఎవరైనా రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విత్తనాలను అమ్మిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు రుజువు అయితే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా అవసరమనుకుంటే వారిపై పిడి యాక్టులు నమోదు చేసి జైలుకు వెళ్లేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పోలీస్ శాఖ తరఫున ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో ఎస్ఐ, సిఐ అధ్యక్షతన నకిలీ విత్తనాల పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఇప్పటికే కలెక్టర్



ఆధ్వర్యంలో రెండు టాస్క్ ఫోర్స్ టీంలు, పోలీస్ శాఖ నుండి నలుగురు అధికారులను కేటాయించడం జరిగిందని, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని నకిలీ విత్తనాలను అరికట్టడంలో సీడ్ డీలర్స్, ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చందర్, ఉప వ్యవసాయ అధికారి శ్రీపాల్, సిసిఎస్ సిఐ శ్రీనివాస్ స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీధర్, సిఐ ములుగు మేకల రంజిత్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వర్లు, ఎస్ఐ వెంకటాపూర్ చల్ల రాజు, ఎస్ఐ పస్రా కమలాకర్ పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలలను పరిశీలించిన మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటనారాయణ

పరకాల రూరల్ మే 25 మేజర్ న్యూస్: పరకాల మండలం పోచారం. మరియు వేల్లంపల్లి. గ్రామాలలోని అమ్మ ఆదర్శ పాఠశాలలను మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటనారాయణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పరిశీలించారు. అనంతరం పాఠశాలలలో ఉన్న సమస్యలను పరిశీలించి త్వరగా పనులన్నీ పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల లు వేసవి తర్వాత ప్రారంభం అయ్యే సమయానికి ఎలాంటి పెండింగ్ పనులు ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలలో మంచినీటి సమస్య బాత్రూంల సమస్య టాయిలెట్ ల సమస్య లేకుండా చూసుకోవాలని అమ్మ ఆదర్శ పాఠశాలల విషయంలో జిల్లా కలెక్టర్ సీరియస్ గా ఉందని పనులు త్వరగా పూర్తిచేసిన చర్యలు చేపట్టాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిపై కొడవలితో దాడి చేసిన తనయుడు



జనగాం మే25,మేజర్ న్యూస్ సూర్య: తండ్రి పై కొడుకు కొడవలితో దాడిచేసి తీవ్రంగాగాయపరిచిన సంఘటన జనగాం జిల్లా తరిగొప్పుల మండలంలో చోటుచేసుకుంది. శనివారం స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కనకయ్య తన భార్యలక్ష్మితో గొడవపడుతుండగా వారి కుమారుడు అడ్డుకున్నాడు.తండ్రి కొడుకు మధ్య ఘర్షణ నెలకొనడంతో కుమారుడు తండ్రిపై కొడవలితో దాడి చేయడంతో ఆయన తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. సంఘటన కు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వాడ బలిజ సేవా సంఘం 24వ ఆవిర్భావ దినోత్సవం

వెంకటాపురం నూగూరు మే 25 మేజర్ న్యూస్ సూర్య: వాడ బలిజ సేవా సంఘం 24వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీలో చొక్కాలు గ్రామంలో పెద్ద ఎత్తున వాడపల్లి సేవా సంఘం 24వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు దారా దామోదర్ ఉపసర్పంచ్ శివరాణి జండాని ఎగరవేశారు వాడబలిజి ఐక్యత వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు అనంతరం రాష్ట్ర నాయకులు మాట్లాడుతు వాడబలిజ బీసీ ఏ గ కుల సర్టిఫికెట్ పొందుతున్నామంటే మన పెద్దలు రాష్ట్ర అధ్యక్షులు చింతూరి వెంకటరావు, తోట మల్లికార్జున రావు , గగ్గురి రమణయ్య , ఆనంద్ , ఇలా అనేకమంది మన కుల సంఘం పెద్దలు 2001





వ సంవత్సరం మే నెల 17 తారీఖు నాడు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ని కలిసి గోదావరి పరివాహక ప్రాంతంలో అత్యధిక జనాభా కలిగి ఉన్నాము కనుక సాంప్రదాయ మత్స్యకారులమైన మాకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి అన్ని హక్కులు కల్పించాలని రిజిస్ట్రేషన్ చేయించాలని వినతిపత్రం అందజేశారు, వెంటనే దాని పరిశీలించిన ప్రభుత్వం మే 25వ తారీకు నాడు రిజిస్ట్రేషన్ అయినట్టు రిజిస్ట్రేషన్ నెంబర్ జారీ చేస్తూ ఆ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి వాడబలిజ బి సి ఏ కులస్తులుగా సర్టిఫికెట్ ఇవ్వాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు తెలంగాణ రాష్ట్రంలో అనేక జిల్లాల్లో అధిక సంఖ్యలో ఉన్న మనకు బీసీఏ సర్టిఫికెట్లు ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఇస్తున్నారు ఇదంతా మన పెద్దలు స్ఫూర్తి ఫలితమే యువతీ యువకులు, విద్యావంతులు ముందుకు వచ్చి వాడ బలిజ సేవా సంఘాన్ని ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో , కొప్పుల మల్లయ్య, పోతురాజు, సతీష్, నాగరాజు, నాగేంద్రబాబు, ప్రశాంత్, నాగేశ్వరరావు, మల్లికార్జున్, రమేష్, సారయ్య, విజయ్, సాంబ, రాంప్రసాద్, రాము, కళ్యాణ్, రవిచంద్రమూర్తి, సూర్యం, వెంకటేష్, నరసింహులు, లక్ష్మీనర్సు, మహేష్, సత్యం, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణ చందర్ దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్



నెల్లికుదురుమే 25మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిసాన్ సెల్ మండల అధ్యక్షులుసలుగు పూర్ణచందర్ ఇటీవలే గుండెపోటుతోమృతి చెందడంతో శనివారంఆయన దశదినకర్మలో మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ పాల్గొని పూర్ణచందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు.వారి వెంటకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులునాయిని సత్యపాల్ రెడ్డి,కాసం లక్ష్మారెడ్డి,కాసం రంజిత్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడురత్నపురం యాకయ్య,జిల్లా మండల నాయకులుకుమ్మరి కుంట్ల మౌనెందర్,మండల యూత్ అధ్యక్షులు గోగుల అశోక్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి నాయిని శ్రీనివాస్ రాజీనామా



కాటారం ,మే 25 , మేజర్ సూర్య న్యూస్: కాటారం ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి రాజనామా చేసినట్లు కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయని శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గృహ నిర్మాణాలకు ఇసుక కొరత ఉన్నందున ప్రస్తుత పరిస్థితుల దృష్యా ట్రాక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. విలాసాగర్ మానేరునది, లోకల్ వాగుల నుండి ఇసుక సరఫరా చేయడం ఇబ్బందిగా ఉన్న నేపథ్యం లో గ్రామ ప్రజలకు ఇసుక సరఫరా చేయలేక పోతున్నట్లు తెలిపారు.కాటారం గ్రామములో నెలకొన్న ఇసుక కొరతకు ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ కు ఎలాంటి సంబంధం లేదని అన్నారు.ప్రజల ఇబ్బందులే నా సమస్యగా భావించి ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు నాయిని శ్రీనివాస్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

శాయంపేట, మే 25, మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శాయంపేట మండలం ప్రగతి సింగారం, వసంతపూర్ గ్రామాల్లో ఓరుగల్లు డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తుండగా శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, తూకం వేసిన ధాన్యం తరలింపు, తదితర వివరాలతో పాటు తేమశాతం ఎంత తీస్తున్నారనే వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇంకా ఎంత ధాన్యాన్ని తూకాలు వేయాల్సి ఉందని కలెక్టర్ ఆడిగారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో టార్పాలిన్ కవర్లు ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు వెంటనే తరలించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కో-ఆపరేటివ్ అధికారి విజయ భాస్కర్ రెడ్డి, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

### పాఠశాల విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలను అందించాలి



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలను సకాలంలో కుట్టి అందించేందుకు బాధ్యత తీసుకున్న మహిళా సంఘాలు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలను కుడుతున్న కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని యూనిఫాం లను కుట్టారనే వివరాలను బాధ్యత తీసుకున్న మహిళా సంఘాల నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల పున ప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో స్కూల్ యూనిఫాంలను సకాలంలో అందించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టసభల్లో ప్రశ్నించే గళం రాకేష్ రెడ్డిని గెలిపించండి

### రైతులను నిర్లక్ష్యంగా చూసేది కాంగ్రెస్ ప్రభుత్వం

### జూన్ 15లోపు రైతుబంధు ఇవ్వాలి

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ మే25 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టభద్రులను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా గీసుగొండ మండలంలోని పి.డి.ఆర్ గాడెన్స్ లో మీడియా సమావేశం నిర్వహిచారు. ముఖ్య అతిథిగా హాజరైన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లా డుతూ ప్రశ్నించే గొంతుకను చట్టసభలకు పంపినప్పుడే విద్యార్థులకు, ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని అన్నారు.సమాజం పట్ల సంపూర్ణమైన అవగాహన ఉన్న,విద్యవంతుడైన ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ పార్టీకి రైతులన్న ,పేద ప్రజలన్న నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందని ఆరోపించారు,సీఎం రేవంత్ రెడ్డి రైతుబంధు,రైతు భరోసా అని ఇప్పటివరకు ఇవ్వలేదని ఆరోపించారు. జూన్ 15 లోపు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు రైతు భరోసా కింద అందివ్వాలని డిమాండ్ చేశారు.మార్పు కొనసాగాలంటే పట్టభద్రులు రాకేష్ రెడ్డిని గెలిపించి, భారీమెజార్టీ అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంగెం గీసుగొండ మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు,నిమ్మగడ్డ వెంకన్న,సుంకరి శివ,గాదెబాబు,గోలి రాజయ్య, బోడకుంట్ల ప్రకాష్,ముంత రాజయ్య,మంద రాజేందర్,లెనిన్,ప్రమోద్ పాల్గొన్నారు.




# ఆదరించి ఎమ్మెల్సీగా గెలిపించండి

## నిరుద్యోగుల, ఉద్యోగుల, విద్యార్థుల సమస్యలపై పోరాడుతా

## స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పూజారి సత్యనారాయణ

హన్మకొండ టౌన్, మే25, మేజర్ న్యూస్ : వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టపద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి అయిన తనను ఆదరించి ఆశీర్వదించి ఎమ్మెల్సీగా గెలిపించాలని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పూజారి సత్యనారాయణ కోరారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూజారి సత్యనారాయణ మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం నిరంతర పేద ప్రజల సమస్యలు పరిష్కారం ధ్యేయంగా బలమైన ఫోటో కాల్ సిస్టంతో లీగల్ ప్రొసీజర్ తో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల కాపాడే దిశగా తెలంగాణ రాష్ట్రంలో బలమైన వేదికగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు బలపరిచిన వరంగల్,ఖమ్మం, నల్గొండ పట్టపద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా విద్యాశాఖలో విశేష సేవలు అందించి రిటైర్డ్ ఎంఈఓ గా సేవలు అందించిన తనకు అవకాశం కల్పించాలని కోరారు. చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాను, ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహిస్తాం, ఉచిత విద్య ఉచిత వైద్యం ప్రతి ఒక్కరికి అందేలా ప్రణాళికలు చేస్తాం, మానవ హక్కుల పరిరక్షణ కోసం పాటుపడడం, అవినీతి నిర్మాణ దేయంగా పనిచేస్తాం. సీరియల్ నెంబర్38 ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్టభద్రులైన, మేధావులను విద్యావంతులను కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య,గ్రేటర్ వరంగల్ అధ్యక్షురాలు బి, లక్ష్మి, వేల్పుల కృష్ణ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని వినతి పత్రం

## తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ మహిళా అధ్యక్షురాలు శ్వేత



పాలకుర్తి, మే25 మేజర్ న్యూస్ సూర్య: చారిత్రక నేపథ్యం గల జనగామ జిల్లాకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధు రాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి లకు తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చిట్యాల శ్వేత వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ జనగామ ప్రాంతం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పుట్టినిల్లు అన్నారు.చారిత్రక సాయుధ పోరాటాములో నిజాం ప్రభుత్వానికి ఎదురోడ్డు పోరాడిన గడ్డ జనగామ అని,సాయిద రైతాంగ పోరాటానికి ప్రాణాలు ఎదురొడ్డి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. భాంచంన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అనే గులాంగిరి విధానానికి తిరుగుబాటు చేసి తెలంగాణలో పేరు గాంచిన స్థానిక జమీందార్ రాపాక రామచంద్రారెడ్డికి ఎదురొడ్డిన పోరాటం చేసిన వీర వనిత ఐలమ్మ పేరును జనగాం జిల్లా కు పెట్టాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.



# బాలసదనమును సందర్శించిన న్యాయమూర్తి

## వసతి సౌకర్యాలపై ఆరా



ములుగు, సూర్య ప్రతినిధి మే 25 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రం లోని బాలసదనాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి టీ కన్నయ్య లాల్ శనివారం సందర్శించారు. జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ ములుగు అద్వర్యములో బాల సధనంను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి టీ. కన్నయ్య లాల్ సందర్శించడం జరిగింది. బాలసదనంలో ఉన్న అనాదలు, పాక్షిక అనాదలకు అందుతున్న సౌకార్యల, వసతుల గురించి తెలుసుకోవడం జరిగింది. బాలలకు వసతి సౌకర్యాలు, భోజనం తదితర విషయాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ జేఎం స్వర్ణలత లెనిన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే. ఓంకార్, బాలసాధనం సూపరింటెండెంట్ వి. సుమతి, ప్రొటెక్షన్ ఆఫీసర్ కృష్ణవేణి, కౌన్సిలర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపియాలి

## బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి డర్ర దామోదర్

వెంకటాపురం నూగూరు మే 25 మేజర్ న్యూస్ సూర్య: ప్రజల పక్షాన నిలబడి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే ఏనుగుల రాకేష్ రెడ్డి ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకుని.. ఏనుగుల రాకేష్ రెడ్డి తమరి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి డర్ర దామోదర్, పట్టభద్రులకుపిలుపు నిచ్చారు. వెంకటాపురంమండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో ఏనుగుల రాకేష్ రెడ్డి కారు గుర్తుపై మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా పట్టభద్రుల దగ్గరికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం తరపున పోరాడిన ఏకైక వ్యక్తి కెసిఆర్ తెలంగాణ సాధించిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతాడు నేడు బిఆర్ఎస్ పార్టీబలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉప ఎన్నికల్లో నిలవబోతున్నాడన్నారు.





ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును రాకేష్ రెడ్డి వేసి ప్రజల పక్షాన మాట్లాడే గొంతుకను శాసనమండలిలో నిలపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ వంకర బుద్ధిని ప్రజలు గమనించి ఓట్ల రూపంలో తగిన గుణపాఠం చెప్పారని మరోసారి వస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు పట్టబడుదులు ఓటర్లు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటును ఏనుగుల రాకేష్ రెడ్డికి వేసి అధిక మెజార్టీతో గెలిపియాలని కోరారు ప్రజల కోసం ఆలోచించే విద్యావంతుడు ఏనుగుల రాకేష్ రెడ్డి ఎమ్మెస్. ఎంఎంఎస్. బిట్స్ . పిల్లాని గొప్ప గొప్ప చదువులు చదివినాడు ప్రజల పక్షాన నిలబడడం జరిగింది శాసనమండలిలో సైతం బిఆర్ఎస్ పార్టీ గొంతుకలు ఉంటేనే ప్రజలకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, యువతకు ఇలా అన్ని వర్గాల వారికి మేలుజరుగుతుందన్నారు. పట్టభద్రులందరూ ఆలోచించాలని.మోసపూరిత మాటలకు మోసపోవద్దని, ప్రశ్నించే గొంతుకగు రాకేష్ రెడ్డిగెలిపించి శాసన మండలకి పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ కె పురం గౌరవ సర్పంచ్ పూనేం శ్రీదేవి, ఉద్యమ సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, డర్ర సతీష్, మల్లికార్జునరావు, పోతురాజు, రమేష్, సారయ్య, వెంకటేశ్వర్లు, అశోక్, నాగేశ్, రవిచంద్రమూర్తి, సూర్యం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# 10 జూన్ కల్లా మరమ్మతులు పూర్తి చేయాలి



### నాణ్యమైన వస్తువులతో మరమ్మతులు చేపట్టాలి

### పాఠశాలల మరమ్మతుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్ర

భూపాలపల్లి రూరల్ మే 25 న్యూస్ సూర్య : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులలో నాణ్యమైన వస్తువులు వాడాలని, 10 జూన్ కల్లా పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. రేగొండ మండలంలోని బాగిర్తిపేట, గూడెప్పల్లి, మడత పల్లి, రంగయ్యపల్లి గ్రామాలలోను అలాగే ఘోరి కొత్తపల్లి మండలంలోని రూపిరెడ్డి పల్లి, చిన్న కోడెపాక గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాధమిక, ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకునేందుకు అనువుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఒక్క పని పెండింగ్ లేకుండా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రేగొండ మండలంలో 26 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకి కోటి 17 లక్షలతో పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్ ప్లాట్ ఫామ్ వంటి మౌలిక వసతులుతో పాటు చిన్న, చిన్న మరమ్మత్తు పనులు సైతం పూర్తి చేయాలని అన్నారు.బాగిర్ధి పేట గ్రామంలో సైనేజి మోరిలు పగిలి పోవడం వల్ల రవాణాకు ఇబ్బంది కలుగుతుందని నూతన మోరిలు నిర్మించాలని గ్రామస్థులు చేసిన విజ్ఞప్తి మేరకు పరిశీలించిన కలెక్టర్ మోరిలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందచేయాలని ఎంపిడిఓ కు సూచించారు.పాఠశాలల్లో మైదానాలను ఉపాధి హామీ పథకం నిధులతో చదును చేపట్టాలని అన్నారు. రానున్న హరితహారంలో పండ్ల మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. చిన్న కోడేపాక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్ వాడి భవనం మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలుస్తుందని, నీరు నిల్వ కుండా మేరువు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో మైదానం చాలా పెద్దగా ఉందని మోడల్ పాఠశాలగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. మరమ్మతులు పూర్తి కాగానే వైట్ వాష్ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, ఎంపీఓ రామ్ ప్రసాదరావు, టిజిఈడబ్ల్యూఐడిసి ఏఈ రాజు, వి ఓ లు సుజాత, లావణ్య, సుమలత, శోభ, స్వప్న, రమాదేవి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.





## విత్తన ఎరువుల దుకాణాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



వెంకటాపూర్(రామప్ప) మే 25 మేజర్ న్యూస్ సూర్య: వెంకటాపూర్ మండల కేంద్రంలోని విత్తన,ఎరువుల దుకాణాలను ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు.కే. శ్రీ పాల్,మండల వ్యవసాయ అధికారిని ఎం కళ్యాణి. విత్తన మరియు ఎరువుల దుకాణాలను శనివారం పరిశీలించడం జరిగినది. పరిశీలన అనంతరం వారు మాట్లాడుతూ విత్తన డీలర్లకు పలు సూచనలుచేశారు. ప్రతీ విత్తన డీలరు విధిగా విత్తన పాకెట్లు రాగానే వ్యవసాధికారులకు తెలియజేయాలి. విత్తన పాకెట్ కొన్న ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలి. ప్రతి విత్తన డీలరు రైతు వారిగా విత్తనాలను విక్రయించిన సమాచారము రోజువారీగా రిజిస్టర్ నందు నమోదు చేయాలి, దుకాణం ఎదుట విత్తనాల నిల్వలు,మరియు స్టాకు వివరాల రికార్డులు, ఎమ్మార్పీ ధరల పట్టిక, రైతులకు అర్థమయ్యే విధంగా ప్రదర్శించాలి అన్నారు. అదేవిధంగా రైతులకు కావలసిన జీలుగ విత్తనాలు వెంకటాపూర్ లోని వ్యవసాయ సహకార సంఘంలో లభిస్తున్నాయని 30 కేజీల జీలుగా బస్తా సబ్సిడీ ధర.(రూ1116)పద కొండువందల పదహారు రూపాయలు ఉంటుందని. కావలసిన రైతులు వ్యవసాయ అధికారి కార్యాలయం లో సంప్రదించగలరని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ సహాయ సంచాలకులు కే శ్రీ పాల్, మండల వ్యవసాయ అధికారిని ఏం కళ్యాణి, మండలంలోని విత్తన డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

జనగామ, మే 25, మేజర్ న్యూస్: ఈ నెల 27న నిర్వహించే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా, అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ నిర్వహణపై నోడల్ అధికారులు, పీఓలు, ఏపీవోలు, ఓపీఓలు, రూట్ అధికారులు, సెక్టార్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న నిర్వహించే వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల్లో 52మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. జనగామ, ఘనపూర్ (స్టేషన్) డివిజన్ ల వ్యాప్తంగా 23,419 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని, ఇందుకోసం 27 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించుటలో పీఓలు, ఏపీఓలు, ఓపీఓల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికల్లో 34 మంది పీఓలు, 34 మంది ఏపీఓలు, 74మంది ఓపీఓలు, 32మంది మైక్రో అబ్జర్వర్ లకు విధులు కేటాయించామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు సమన్వయంతో పనిచేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పట్టభద్రుల ఉప ఎన్నికల్లో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాలెట్ జారీ, తదుపరి కౌంటర్ ఫైల్ పై ఓటరు సంతకం తీసుకోవాలన్నారు. పురుష, మహిళా ఓటర్ల సంఖ్యను నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. బ్యాలెట్ పేపరును ఓటరుకు ఇచ్చేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అలాగే ఓటర్లు ఓటు హక్కు వినియోగంలో పోలింగ్ సిబ్బంది ఇచ్చిన వాయిలెట్ కలర్ స్కెచ్ పెన్ తో పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా క్రమ సంఖ్యలు వేయాలని తెలిపారు. ఓటరు ఓటు వేసే వ్యక్తి పేరు ప్రక్కన 1 నుంచి నంబర్లు వేయాలని, నంబర్లు వేయకపోతే





ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్ పై పోలింగ్ అధికారి సంతకం చేయాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పీఓతో పాటు ఏపీఓ, ఓపీఓ ఉంటారని తెలిపారు. ఈ నెల 27వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుందని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్స్ లను ఓపెన్ చేసి చూపాలని తెలిపారు. పోలింగ్ బాక్సులకి పకడ్బందీగా సీల్ వేయాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వివరించారు. టెండర్, ఛాలెంజ్ ఓట్లు వేస్తే ప్రత్యేక ఎన్వలప్ లో పీఓ భద్రపరచాలని, ఆ ఓట్ల వివరాలను పీఓ డైరీలో నమోదు చేయాలన్నారు. ఫార్మ్ - 16, పేపర్ సీల్ అకౌంట్ లను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఓటరుకు ఎడమ చేతి మధ్య వేలుకు ఇండిబుల్ ఇంకు పెట్టాలన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మంచినీరు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలోనే పోలింగ్ మెటీరియల్ పంపిణీ (డిస్ట్రిబ్యూషన్), రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 26వ తేదీన మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని, అదే రోజు పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలన్నారు. వయోవృద్ధులు, దివ్యాంగుల సహాయార్థం పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్లు, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని ఆయన పేర్కొన్నారు.అంతకు ముందు పోలింగ్ నిర్వహణ, బ్యాలెట్ బాక్సుల సీలింగ్ విధానంపై ఎన్నికల అధికారులందరికీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.